

# పేదరికమంటే పీడకల!

-శ్రీమతి కల్యాణీ సోమరాజ్

చెప్పా పెట్టకుండా వచ్చిన చుట్టంలా హటాత్తుగా ఆరంభం అయింది వర్షం. దానికి సాయం గాలి. పేపి బ్లూ 'డి. పి. ఎస్.' కర్టెన్స్ అల్లరిగా వూగుతున్నాయి. వాటికి తాళం వేస్తున్నట్లు టప్ టప్‌మ గోడకు కొట్టుకుంటున్నాయి గ్లాస్ డోర్స్.

ఒక్కసారి చదువుతున్న హెరాల్డ్ రాబిన్స్ నవల లోంచి తల పైకెత్తి ప్రకృతి తాండవాన్ని వినోదంగా తిలకించింది స్వాతి. ఇంతలో సన్నని చిటచిటలాంటి ఆమె బుగ్గల్ని స్పృశించింది. గాలికి ఆడుతున్న గ్లాస్ డోర్స్‌ను అందుకొని బోల్ట్ బిగించింది. బయట మెత్తగా కురుస్తున్న వర్షపు ధారలను చూస్తూ ఒక్కసారి విసుగ్గా ఒళ్ళు విరుచుకుని లేచి నిలుచుంది. ఎదురుగా ఉన్న నిలువుటద్దంలో ప్రతిరూపం కనిపించింది. లైట్ బ్లూ నైటీలో ఆమె తెల్లని శరీరం మెరుస్తూంది. ఐ లైనర్‌తో సరిదిద్దిన ఆలు చిప్పల్లాంటి కళ్ళు, ప్లగ్ చేసిన సన్నని కనుబొమలు, రెడ్ రోజ్ పులిమిన చెక్కిళ్ళు, లిప్‌స్టిక్‌కి అలవాటు పడిన పెదాలు, నుదుటి మీద బ్లూ రంగు శింగార్. ఆమె తన అందాన్ని ఒక్కసారి చూసుకుని మురిసి పోయింది.

టిక్‌టాక్ వాల్‌క్లాక్ మెత్తగా పది కొట్టడం వినిపించి స్వాతి ఒక్కసారి ఉలికి పడింది. బాల్కనీ నుండి కళ్ళు చిట్లించి వీధి గేటు వైపు చూసింది. గేటు వేసినట్లే ఉంది. నైట్ వాచ్‌మన్ వర్షానికి భయపడి తన గదిలో కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు. భర్త ఇంకా రాలేదు. అది పదోసారి స్వాతి అనుకోవటం. విసుగ్గా నిట్టూర్చి మేడ దిగి వచ్చింది. డైనింగ్ టేబుల్ మీద శ్రీకాంత్ కోసం వంటవాడు పెట్టిన భోజనం అలాగే ఉంది. శ్రీకాంత్ రాక కొత్త వేళాపాళా ఉండక పోవడం వల్ల స్వాతి ఏ నాడూ భర్త కోసం ఎదురు చూడదు. వంటవాడు వడ్డిస్తూంటే ఏ నవలో చేతిలో పెట్టుకుని చదువుకుంటూ భోంచేసేస్తుంది. శ్రీకాంత్ కూడా ఏమీ పట్టించుకోడు. వాగల్లైనా అంతే. ఎప్పుడో తప్పించి, ఇంట్లో భోజనమే చేయడు.

పక్కనే ఉన్న 'కెవిన్ ఫీడర్' నుండి నీళ్ళు పట్టుకుని తాగింది. స్వాతికి ఒక్కసారి ఈ పెద్ద ఇంట్లో తానెంత ఒంటరిదో! తలుచుకుంటే బాధ, భయం కలిగాయి.

'అబ్బ! ఇంత ఇంట్లో ఒంటరిగా మీ రెలా ఉంటారో! భయంగా ఉండదూ?' అని కవిత రెండు, మూడు సార్లు అనటం గుర్తు వచ్చింది. ఆ మాటలు నిజం అనిపిస్తున్నాయి. బయట కురుస్తున్న వర్షపు చప్పుడు తప్పించి మరే సందడీ లేదు. డ్రాయింగ్ రూమ్‌లో ఉన్న స్టీరియో ఆన్ చేసి 'హెల్ హౌస్' ఎల్. పి. పెట్టింది. ఆమె మనసు ఎప్పటిలా 'ది టోపియస్', 'ది బీటిస్', 'అబా' మ్యూజిక్ పోలేదు. సోఫాలో చేరపడి, పక్కనే ఉన్న 'ఫెమినా' అందుకుంది. మనసు వెంగగా, వ్యగ్రంగా ఉంది. అయినా, తన కేం తక్కువ? తన భర్త పెద్ద బిజినెస్ మన్. అడిగింది లేదనకుండా అందిస్తాడు సమర్థుడు. అడుగడుగునా నౌకర్లు, బాంక్‌లో తన పేర లక్షలు, తనకు ప్రత్యేకంగా భర్త కొని ఇచ్చిన ప్రీమియర్ కారు, ఫేమస్ క్లబ్బుల్లో మెంబర్‌షిప్... ఇంకా ఎన్నో. మరి, ఎందు కిలా శాంతి లేకుండా బాధగా ఉంది తనకు? ఇదివరకంతా పేటివి చూసి తను సిగ్గు పడిందో అవన్నీ ఇప్పుడు లైట్ల కాంతిలో మెరిసే గాజు రాళ్ళలా ఉన్నాయి. ఇన్నాళ్ళ తన ఆడంబర జీవితానికి అర్థం లేదని అనిపిస్తూంది. కవిత సంసారం చూశాక, అదో [illegible]

కాదు కదా? ఎవరీ కవిత? ఎందుకు తనకు పరిచయం కావాలి?

• • •

రెండు నెలల క్రితం ఒక రోజు సాయంకాలం తోటమాలి లాన్ తడుపుతూంటే, తను జిన్నీని జూలీని ఆడిస్తూ గేటు దగ్గర నిలబడింది. సహజంగా సాయంకాలం వేళ ఏ క్లబ్‌కో వెళ్ళి స్నేహితులతో ఏ టి. టి.యో, పేకో ఆడడం అలవాటు. కాని, ఆ రోజు రిపేర్ కిచ్చిన కారు ఇంకా తీసుకు రాలేదు మెకానిక్. ఆ విషయం తలుస్తూ గేటు దగ్గర ఎదురు చూస్తూ నిలబడింది. ఎదురింటి గేటు దగ్గర నిలబడ్డ యువతి తనను పరిశీలనగా చూడడం, తను ఆమె వంక చూడగానే స్నేహపూర్వకంగా చిరునవ్వు చిందించడం గమనించి, బదులుగా తాను నవ్వింది. కొత్తగా ఆ ఇంట్లో ఎవరో వచ్చారని వింది కాని, ఇంతవరకు ఎవర్నీ చూడలేదు. ఆ యువతి పొడుగ్గా, చామనచాయగా, ఆకర్షణీయంగా ఉంది. ఆమె కట్టుకున్న షాడోవర్క్ చేసిన తెల్లని ఆర్గండీ చీర, దానిమీద హైనెక్ తెల్లని బ్లౌజ్ ఆమెకు బాగా నప్పాయి.

"మీరుకూడా మీ శ్రీవారి కోసం ఎదురు చూస్తున్నారా?" అంటూ చొరవగా మాట కలిపింది.

అంటే, ఆమె ఎదురు చూసేది ఆమె భర్త కోసం అన్న మాట.

"లేదండీ! మా వారంత త్వరగా ఇంటికి రారు" అంది సమాధానంగా.

ఆ తరవాత సంభాషణ పొడి పొడిగా సాగింది. మాటల సందర్భంలో ఆమె భర్త బాంక్ మేనేజర్ అని, విజయవాడ నుండి కొత్తగా నెల్లూరుకు ఈ మధ్యే ట్రాన్స్‌ఫర్ అయిందని, తన పేరు కవిత అని చెప్పింది. ఇంతలో ఎవరో ఫోన్ చేశారని నౌకరు చెప్పటంతో తను ఆత్రతగా లోపలికి వచ్చేసింది. ఒకవేళ ఏ ఫ్రెండో ఫోన్ చేస్తే క్లబ్‌కు వెళ్ళేటప్పుడు తనను పిక్ చేసుకొని పొమ్మని చెప్పాలన్న ఆశతో!

ఆ రోజుతో ఆమె స్నేహం ఆగిపోయినట్లయితే తనకి సమస్య ఉండేది కాదు. ఆ తరవాత కవిత తనెప్పుడెల్లా తన ఇంటికి రావడం, ఆమె ఆపేక్షతో కూడిన మాటలు, నిర్మలమైన మనసు, నవ్వితే తుంపరలాంటి ఆమె స్నేహం—కవిత అంటే తెలియకుండానే తన మనసులో మంచి స్థానం ఏర్పడింది.

కవిత చాలా సార్లు తన ఇంటికి రమ్మని ఆహ్వానించింది. ఆ రోజు తనకు వేరే వ్యాపకమేమీ లేకపోవడంతో వాళ్ళింటికి వెళ్ళింది. వరండా దాటాక ఒక చిన్న హాలు, హాలును ఆనుకుని ఒక పక్క బెడ్‌రూమ్. మరో పక్క గెస్ట్‌రూమ్, వెనుకవైపు ఒక చిన్న వంట ఇల్లు. చిన్నదే అయినా పొందికగా ఉంది ఇల్లు. హాలు డ్రాయింగ్ రూమ్‌లాగ ఉపయోగించుకుంటున్నారల్లే ఉంది. పేము సోఫాసెట్ మధ్యలో గుండ్రని టీపాయ్ వేసి ఉంది. గోడలకు 'కథాకళి ఫేస్'. దానికి ఎదురుగా 'లాండ్‌స్కేప్' పెయింటింగ్. గుమ్మాలకు 'ఎంబ్రాయిడరీ' చేసిన కర్టెన్స్. ఆ ఇంటి అలంకరణ మీద ఆ ఇల్లాలి పనితనం కనిపిస్తూ ఉంది.

తను గొంతెత్తి 'కవితా!' అని పిలవబోయింది.

వంటింట్లో నుండి ఏవో మాటలు, గలగల నవ్వుతున్న శబ్దం.

"ఏమిటండీ ఈ పని! అందుకే మిమ్మల్ని వంటింట్లోకి రావద్దంటాను." ముద్దుగా విసుక్కుంటూంది కవిత.

"నేను పక్కన లేకపోతే నీ వంట ఎలా అవుతుందోయ్!"

"అవును, పాపం! మీరు పక్కన లేకపోతే నిద్ర పట్టదండీ, ఒప్పుకుంటాను. అంతేకాని..."


"గంట అయింది—నువ్వీ వంట గదిలో చేరి. ఏం చేస్తున్నట్లు? మీ ఆడవాళ్ళకు వంటిల్లంటే చాలా ఇష్టం. పైకి మాత్రం మమ్మల్ని వంటిళ్ళకు కట్టేస్తున్నారని మగవాళ్ళని దెబ్బలాడుతారు."

"అబ్బబ్బ! ముందీ స్వీట్ ముక్కలు కోయనీయండి మీ ఆర్గ్యుమెంట్స్ తీరుబడిగా వింటాను. ఈ వారం ప్రభలో వేశారు ఈ స్వీట్. రుచి చూస్తారా?"

"బాబోయ్! నేనే మొదట టేస్ట్ చేయాలంటే భయంగా ఉంది, కవీ!"

"ఏయ్! అలా వెక్కిరించారంటే ఊరుకోను. నేను ఇంతకు ముందు చేసిన వన్నీ మెచ్చుకుంటూ ఎన్ని సార్లు అనలేదు మీరు?"


# ఆపరంజి పళ్ళెరంలో ఆకర్షణీయమైన కానుక




వైశ్య బ్యాంకు గోల్డన్ జూబిలి క్యాష్ సర్టిఫికేట్లు

వైశ్యబాంకు వారి గోల్డన్ జూబిలి క్యాష్‌సర్టిఫికెట్లు కొంటే మీ కలలు సఫలమవుతాయి.

మీరు చేయవలసిందల్లా రు. 100/- మొత్తాన్ని 60 నెలల పాటు మావద్ద మదుపు చేయాలి. ఈకాలంలో 10 డ్రాలు తీయబడతాయి. వీటిలో రు. 16,75,000/- విలువచేసే 2,551 బహుమతులు అదృష్ట విజేతలకు అందజేయబడతాయి.

వీటికి తోడుగా ఒక లక్షరూపాయల విలువచేసే బంపర్ డ్రా కూడావుంది. మీరు కొంత మదుపుచేసే మొత్తంపైన ఆకర్షణీయమైన వడ్డీకూడా లభిస్తుంది. మా స్వర్ణోత్సవసంవత్సరంలో సువర్ణావకాశం.

మరిన్ని వివరములకు మా బ్రాంచీలలో దేనిలోనైనా విచారించండి.

1984-స్వర్ణోత్సవ సంవత్సరము

## దీ వైశ్య బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: అవెన్యూరోడ్, బెంగుళూరు 560 002
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 72, సెయింట్ మార్క్స్‌రోడ్, బెంగుళూరు 560 001

ఛైర్మన్: టి. కె. కె. భగవత్

VB 62 Tel

"మెచ్చుకోకపోతే అదరలేదంటూ మళ్ళీ చెప్తావనే భయంతో అన్నానేమో? ఇంతకూ మనం పిక్నిక్ ప్రోగ్రామ్ పెట్టుకున్నట్లు గుర్తుందా!"

"ఏహో బాగా గుర్తుంది! ముందు నోరు తెరవండి!"

"అప్పుడన్న మాట!"

"ఎలా ఉంది?"

"ఎంతైనా నీఅంత తియ్యగా లేదు. ఏదీ, ఆ స్వీట్ ఒక్కసారి రుచి చూడనీ!"

"ఛీ! ఏమిటా పని? వదలండి. వంటింట్లో..."

"మనం ఇద్దరం ఎక్కడ ఉంటే అక్కడే బృందావనం."

"అలాగే అనుకుంటూ మీ రిక్కడే ఉండండి. నే వెళుతున్నాను."

కవితకు కనిపించకుండా గబుక్కున వచ్చేయాలని అనుకున్నా కుదరలేదు. కవితచూడనే చూసింది.

"అరే, స్వాతీ! మీరెంత సేపయింది వచ్చి? సారీ, అండీ! మీరు వచ్చిందే నేను గమనించలేదు. మావారు ఇంట్లో ఉంటే పని కాదండీ—ఒకటే గొడవ."

"మిమ్మల్ని నేను డిస్టర్బ్ చేశానేమో? ఇంకొక సారి తీరుబడిగా వస్తాను."

"ఉండండి. మా వారిని పరిచయం చేస్తాను. రవీ!"

అతను నాప్ కిన్‌తో చేతులు తుడుచుకుంటూ వచ్చాడు. జోడించబోయిన స్వాతి చేతులు ఆగిపోయాయి. రవి! తను జన్మలో కలుసుకోకూడదను కున్న వ్యక్తి. మళ్ళీ ఇలా... ప్రపంచం ఇంత చిన్నదా అనిపించింది. అతనూ తన లాగే ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"వెళతాను, కవితా. సారీ! ఇంకొకసారి వస్తాను" అని గిరుక్కున వెనక్కి తిరిగింది. అయితే, వరండా దిగుతూ ఉండగా రవి కవితతో అంటున్న మాటలు వినిపించాయి. "కవీ! ఇన్నాళ్ళూ నువ్వు ఊరించి చెబుతున్న స్నేహితురాలు ఈవిడే అయితే ఆ స్నేహానికి స్వస్తి చెప్పడం మంచిది. స్నేహానికి, ప్రేమకు చలించే వ్యక్తి కాదు ఆమె! డబ్బున్న అహంకారం..."

ఆ తరవాత వాళ్ళ ఆవరణ దాటి వచ్చేయటంతో రవి మాటలు తనకు చేరలేదు. అయితే, ఆ మరునాటి నుండి కవిత మామూలుగా తన ఇంటికి రాక పోకలు సాగిస్తుంటే, తనూ చాలా ఆబ్బుర పడింది. కాని, తను ఎప్పటిలా కవిత కళ్ళలోకి చూసి మాట్లాడలేక పోయేది. ఆమె అమాయకంగా, హుషారుగా తమ విషయాలు అరమరికలు లేకుండా చెబుతుంటే, ఇదివరకటిలా ఆనందించలేకపోతూంది. కవిత కళ్ళలోని చైతన్యం, ఆమె మొహంలో స్థానం ఏర్పరుచుకున్న కాంతి, సుఖం తన కెందుకో లేవనిపించసాగింది.

ఇంతలో సర్రున కారు ఆగిన శబ్దం వింటూ ఉలిక్కి పడి ఆలోచనలను కట్టిపెట్టింది స్వాతి. ఎదురుగా భర్త. తనకు పరిచయమైన వైట్‌హార్స్ వాసన. మళ్ళీ ఏదో పార్టీ అన్న మాట.

"హలో! రాణీ గారింకా మేల్కొనే ఉన్నారే! విశేషం."

"రాజాగారు ఎక్కడ తప్పిపోయారో వెతుకుదామని." స్వాతి నిగ్రహించుకోలేని కోపం ఆమెమాటల్లో వ్యక్తమైంది.

"ఏమి టంత చిరాకుగా ఉన్నావు? క్లబ్‌లో ఎవరితో నైనా ఆటల్లో ఓడిపోయావా? లేకపోతే మిసెస్ వర్మతో దెబ్బలాడావా? లేకపోతే నీకంటే అందమైన అమ్మాయి లెవరైనా క్లబ్‌లో చేరారా?" షూ లేస్ విప్పి తీస్తూ అన్నాడు శ్రీకాంత్.

"ఈ రోజు నే నసలు క్లబ్‌కు వెళ్ళలేదు."

"అయితే, ఆ కోపం అంతా నా మీదే అన్న మాట! నువ్వు కావాలనుకున్న పగడాల సెట్ మొన్ననే కొన్నాను కదా? మళ్ళీ ఏమైనా కొత్త రకాలు చూశావా!"

"మీరు డబ్బుతో ఏదైనా కొనగలరు. కానీ, ప్రొద్దుటి నుంచి రాత్రి వరకు ఒంటరితనంతో నే నెంత విసిగి పోతున్నానో మాత్రం మీకు అర్థం కాదు."

"నాకు తెలుసు, స్వాతి. అందుకే ఒక బుజ్జి పాపాయిని తోడు తెచ్చుకోవోయ్ అంటే, 'ఇప్పుడే పిల్లలు వద్దని నువ్వే కదా మొండితనం చేస్తున్నావ్?"

స్వాతి ఒక్కసారి నిరసనగా భర్త వంక చూసి, చేతిలో ఉన్న పుస్తకం 'టపీ'మని విసిరి కొడుతూ విసవిస వెళ్ళిపోయింది!

* * * *

బాల్కనీలో ఉన్న 'బోన్సాయి ప్లాంట్స్' వాటి మధ్య శ్రద్ధ తీసుకోవటం తగ్గిందన్న గుర్తుగా వాడిపోవడం గమనించింది స్వాతి. కత్తెర తీసుకొని వాడిన ఆకులను, కొమ్మలను తీసివేయ సాగింది. ఇంతలో బైక్ శబ్దం విని బయటికి తొంగి చూసింది. బైక్ స్టార్ట్ చేసి రవి ఎదురు చూస్తున్నాడు. కవిత ఇంటికి తాళం వేసి వచ్చి అతని వెనక కూర్చుని, ఒక చెయ్యి అతని నడుము చుట్టూ వేసింది. రవి వెనక్కు తల తిప్పి ఏదో అంటున్నాడు. ఆమె చురుగ్గా చూస్తూ, వస్తున్న నవ్వును పళ్ళ మధ్య బిగించి, ఆ తరవాత ఫక్కున నవ్వేసింది. బైక్ దుమ్ము రేపుకుంటూ కనుమరుగైనా స్వాతి మనసులో అలాగే ఉండిపోయింది. ఎంతో హాయి అయిన జంట. సుఖపడటానికే పుట్టా మన్నట్లుంటారు. శ్రీకాంత్, తను చాలా అరుదుగా కలిసి వెళతారు. అదైనా ఏ ఫ్రెండ్ ఇళ్ళలోనో పార్టీలయితే. సినిమాలకైనా, షికార్ల కైనా తన ఫ్రెండ్స్‌తోనే వెళుతుంది. శ్రీకాంత్ తీరుబడి లేని ఒక వ్యాపార వేత్త. అతనికి ఎంత సంపాదించినా తనివి తీరదు కాబోలు.

"స్వాతీ! ఈరోజు క్లబ్‌కు వెళ్ళలేదేం?" శ్రీకాంత్ లైట్ గ్రే సూట్ వేసుకొని, టై నాట్ వేసుకుంటూ వచ్చాడు.

"లేదు. వెళ్ళను—నాకు వెళ్ళాలని లేదు."

"సరే. నాకీ రోజు డిన్నర్ ఉంది. లేటుగా వస్తాను."

స్వాతిలో చిరు కోపం పొంగుకుంటూ వచ్చింది

సాహితీ లోకంలో సంధ్యారాగం! అశేష పాఠకులను విశేషంగా అలరించిన

ఆర్. సంధ్యాదేవి సరికొత్త నవలలు వెలువడినవి!!

శాంతి సిరులు ......11.50
వెండి వెన్నెల ......11.00
సజీవ శిల్పం ......11.00
సిందూర పద్మాలు ....11.00
ఎర్ర కలువలు 10.00
కర్పూర దీపిక 8.50
వెన్నెల దీపాలు. 13.00

అన్ని పుస్తకాల షాపుల్లోనూ దొరుకుతాయి. లేదా పుస్తకాల ఖరీదులో 1 రూపాయి తగ్గించి M.O పంపితే- ఆ రూపాయికి వి.పి పోస్టులో పంపుతాము -

దేవేంద్ర పబ్లిషర్స్ ఏలూరు రోడ్ విజయవాడ-2

నవరంగ్ పబ్లికేషన్స్ ఏలూరు రోడ్

మనసు బాగా లేదంటే కారణం ఏమిటని కూడా అడగలేదు. పైగా లేట్‌గా వస్తానని చెప్తున్నారు.

"మీ రెప్పుడు త్వరగా వచ్చారు?"

వెళ్ళబోతున్న శ్రీకాంత్ ఒక్కసారి వెనక్కు తిరిగాడు.

"అంటే, ఏమిటి నీ ఉద్దేశం? ఈ మధ్య నీ మాటలు విచిత్రంగా ఉంటున్నాయి. ఎక్కడికీ వెళ్ళకుండా నిన్ను చూస్తూ కూర్చుంటే సరిపోతుందా?"

"అలా అని నేనేం అనటం లేదు. ఎక్కడికి వెళ్ళినా కలిసి వెళదాం అంటున్నాను."

"నాతో పార్టీలకు రమ్మంటే నువ్వు రావు కదా?"

"అక్కడంతా తాగి తందనాలాడతారు. ఒకళ్ళ భార్యలను ఒకళ్ళు మార్చుకుంటూ విందు చేస్తారు. నా కసహ్యం."

"అలా అయితే ఇంట్లో ఉండు. నువ్వు ఏ కల్చర్‌తోనూ చేరలేని మనిషివి. నీ కాలక్షేపం ఏదో నువ్వు చూసుకో."

"ఇన్నాళ్ళూ అదే చేశాను. విసిగిపోయాను కూడా. మీకు డబ్బు సంపాదించటం తప్పించి మరో విషయం తెలియదు. భార్యాభర్తలు ఎంత నిండుగా జీవితం గడపాలో మీరు ఏనాడూ తలచనైనా తలచరనుకుంటా. భార్య అంటే మీకో చక్కని అభిప్రాయం లేదు. ఇంట్లో సోఫాసెట్ లాగానే అది కూడా ఇంట్లో ఉండాల్సిన వస్తువు."

"స్వాతీ! నువ్వు చెప్పింది నిజమే. అవును. నాకు డబ్బు సంపాదించటం బాగా తెలుసు. ఎంత సంపాదించినా ఇంకా ఎంతో సంపాదించవలసింది ఉన్నట్లుంటుంది. ఇదొక ప్రవాహం. దీనికి అంతం లేదు. అసలు డబ్బు లేకపోతే మనిషి ఎందుకూ పనికిరాడు. నువ్వు అయినా, మీ నాన్న అయినా నా డబ్బు చూసే పెళ్ళి చేసుకున్నారు. నేను డబ్బుతోనే బతుకుతున్నాను. డబ్బులోనే చస్తాను." శ్రీకాంత్ టక టక శబ్దం చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

స్వాతి అలా నిశ్చేష్టురాలై నిలబడింది. భర్త విసురుగా కారు స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోవటం గమనించి నీరసంగా కుర్చీలో కూలబడింది. భర్త మాటలు ఆమెకు కొత్తవిగా లేవు. ఎన్నో ఏళ్ళు వెనక్కు తీసుకు వెళ్ళాయి. అంతే.

• • •

ఆ రోజు కెమిస్ట్రీ ప్రాక్టికల్స్. మనసు ఎక్కడ ఉందో ఏమో! ఏసిడ్స్ రెండు కలబోస్తూ పక్కనే ఉన్న బర్నర్‌కు చీర కొంగు అంటుకోవటం తాను గమనించ లేదు. ఎక్కడినుంచో పరుగున వచ్చాడు రవి. చీర [illegible] గుండెల దగ్గర చించేసి విసిరి పారేశాడు. తను బిత్తరపోయింది. అందరూ ఏం జరిగిందంటూ మూగేలోగా తను చీర సరిచేసుకొంది. రవి తన క్లాస్‌మేట్ అయినా పరిచయం తక్కువ. అతను బ్రిలియంట్ స్టూడెంటని, మంచి ఫుట్‌బాల్ ప్లేయరని తెలుసు. ఆ సంఘటన తరవాత రవి అంటే సదభిప్రాయంతో పాటు గౌరవం కూడా పెరిగింది. వెంటనే జరిగిన



# ఆకలి

ఆకలి ఆకలి
ఈ కేకలు పాతవే
తరతరాల నాటివే
రావాలి రావాలి రావాలి
ప్రతి మనిషి అనుభవానికి రావాలి
అప్పుడే ఆలోచిస్తాడు ఆకలంటే ఏమిటని?
ధనవంతుని దరిచేరనిదది
పేదవాని ము వెత్తుని దది
మధ్యను ముట్టమైన అదే.
ఊహల కవితలో ఉండదంత నిజం
అసలైన ఆకలి వ్రాయిస్తుంది వాస్తవం
ఆపద్బాంధవుడు ఆ కొనినాడు
ఆత్మాభిమానం చావని నాడు
ఆకలన్నది తీరే దెలా?
పండగలెన్నో, ఎన్నో మరెన్నో!
పేదవాని ఇంట పప్పన్నం
ఉన్నా పండగోయి
ఈ ప్రపంచం ఉండేవరకు
సృష్టి రహస్యం తెలిపే వరకు
ఈ ఆకలి బాధ
ఇంకెందరికో!

-సీత

కాలేజీ కల్చరల్ వీక్స్‌లో తా నిచ్చిన నృత్య ప్రదర్శనకు రవి చాలానే సహాయం చేశాడు. అతని స్నేహంతో ఫైనలియర్ ఎప్పుడు వచ్చేసిందో కూడా తెలియ లేదు.

అంతలోనే, తను ఇంకొక అడుగు ముందుకు వేయ లేక పోయింది. కారణం- తమ అంతస్తుల్లో ఉన్న తేడా. రవి గుర్తించినా, గుర్తించకపోయినా తను మాత్రం ఆ ప్రభావం నుండి తప్పించుకోలేక పోయింది. నిజమే, మరి. చిన్నప్పటినుంచి భాగ్యంలో పుట్టి పెరిగింది. దేనికి లోటు అంటే ఏమిటో తెలియకుండా పెంచారు తనను. బీదరికం అంటే తలుచుకోవటానికి తనకే భయం వేసేది. దానికి తోడు తన స్నేహితుల వల్ల మధ్య తరగతిలో ఉన్న ఇబ్బందులు, పిల్లలకు పెద్ద చదువుచెప్పించాలన్నా, పెళ్ళిళ్ళు చేయాలన్నా వాళ్ళు పడే పాట్లు విని ఉండటం వల్ల లేమి తనను అనుక్షణం బెదిరిస్తూ ఉంటుంది.

ఆ రోజు రవి కాలేజీ గార్డెన్‌లో ఓ చెట్టుకు ఆనుకుని చదువుకుంటున్నాడు. తను అంతకితం అతని దగ్గర తీసుకున్న నోట్స్ ఇచ్చెయ్యాలని వెళ్ళింది.

"కూర్చో, స్వాతీ! బాగా చదువుతున్నావా?"

"ఏదో! నీ అంత కాదు."

"మీకేం బాబూ? చదువు మరీ ఎసెన్షియల్ ఫీల్ కాదు, మా [illegible] అలా కాదు. మా చదువు మీదే ఆధారపడుతుంది."

"అవునేమో?" రాత్రి తండ్రి తను పన్నెండు దాకా చదవటం గమనించి, 'ఇంకా ఏం చదువమ్మా? ఆరోగ్యం పాడు చేసుకోకు. ఇంక నాలుగైదు రోజుల్లో నిన్ను చూడటానికి పెళ్ళి వాళ్ళు వస్తున్నారు' అనటం గుర్తు వచ్చింది.

"ఏమిటీ, స్వాతీ, ఆలోచిస్తున్నావు? ఎన్నాళ్ళ విషయం అడగాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. పరీక్షలయిపోతే ఎవరి దారి వాళ్ళది."

"ఏమిటి? అడుగు, రవీ!"

"స్వాతీ! కాలేజీలో కలుసుకున్న మన స్నేహం ఇది దాటగానే విడిపోవటం నా కిష్టం లేదు. మనిద్దరం జీవితంలో కూడా కలిసి బతకాలని కోరుకుంటున్నాను."

రవి ఎంత గౌరవం చూపిస్తున్నాడు! వినుక్కుంది మనసులో. నాన్న గారు తనకు చూపిస్తున్న సంబంధాల పక్కను నిలబెట్టి చూసింది. ఎవరూ ఎక్కడా పోలికే లేదు.

"స్వాతీ! నేను తొందరపడ్డానుకుంటే క్షమించు. నువ్వు నా కెంతో నచ్చావు. ఎప్పుడూ నవ్వుతూ, ప్రశాంతంగా సైలెంటుగా ఉండే అమ్మాయి అంటే నాకు చాలా ఇష్టం. ప్రస్తుతం ఉద్యోగం లేదని సందేహించకు. తప్పకుండా నాకు బి. ఎస్ సి. లో క్లాసు వస్తుంది. ఏదో ఉద్యోగం దొరుకుతుంది."

'ప్లీజ్ రవీ! అవును. మన స్నేహం, ప్రేమ, పెళ్ళి వరకూ వెళ్ళాలని, వెళ్ళుతుందని నేను అనుకోవటం లేదు. నువ్వు నాతో ఈ విషయం చెప్పే ముందు మన లెవెల్స్ గుర్తు ఉంచుకొని ఉండవు! మా నాన్నగారెప్పుడూ మన స్టేటస్‌కు తగ్గట్లే ఏ పనైనా చేయాలంటారు. ఆయన కూతుర్నే నేను కూడా!"

అంటే, ఇంత చదువుకున్నా ప్రేమకంటే డబ్బే ముఖ్యమంటావా?!"

అవును. నాకు డబ్బే ముఖ్యం. బీదరికం ఒకటి ఉందంటేనే భయం. నా భర్త ప్రేమించకపోయినా ఫరవాలేదు కాని, డబ్బు సంపాదించలేనివాడైతే నేను భరించలేను. డబ్బు నా ప్రాణం. డబ్బు నా వూపిరి. అర్థమైందా, రవీ? ఇంకెప్పుడూ ఇలాటి ప్రసక్తి నా దగ్గర ఎత్తకు!"

'భగవంతుడు అందంగా నిన్ను సృష్టించి హృదయం ఒకటి ఇవ్వడం మరిచిపోయాడు. అసలు నీలాటి దాన్ని నేను ప్రేమించానని చెప్పుకోవటానికే సిగ్గుగా ఉంది. భవిష్యత్తులో ఎప్పుడైనా నీ భర్త సంపాదించే డబ్బు ప్రవాహం నిన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నప్పుడు, వూపిరాడక, చల్లని ఓదార్పుకోసం నువ్వే పరితపిస్తావు. డబ్బు సంపాదించడం అంత తేలిక కాదు, స్వాతీ, ప్రేమను సంపాదించడం."

తను నిర్లక్ష్యమైన నవ్వు నవ్వేసి వచ్చేసింది. చిత్రంగా ఆ రవి మళ్ళీ ఇన్నేళ్ళకు తమ ఇంటి ముందే ఉండడం, 'డబ్బు లేకపోయినా మా మనసుల నిండా సంతోషం ఉం'దన్నట్లు ఆ జంట ప్రవర్తించే తీరు తనకు చాలా అశాంతిగా ఉంది.



ఒక ఒరవడిలో పడిన జీవితం తనది. తను మారాలన్నా భర్త మారడు. అతడు డబ్బు సంపాదన అనే వ్యసనంతో ప్రపంచం మరిచి ఉన్నాడు. ఈ అశాంతి కేదైనా పరిష్కారం చేయాలంటే తనే చేయాలి! స్వాతి దృఢంగా అనుకొని లేచింది.

ఆ రోజు రవి వస్తూనే అలసటగా కుర్చీలో కూలబడ్డాడు. అతని మొహంలో కనిపిస్తున్న నిరుత్సాహం గమనించి కవిత తాను తెచ్చిన టిఫిన్ ప్లేట్‌ను టీపాయ్ మీద ఉంచి పక్కనే కూర్చుంది.

"ఏమి టలా ఉన్నారు? మళ్ళీ ఎవరైనా మీ బాంక్ డబ్బు ఎగ్గొట్టారా?"

"అదేం కాదు, కవీ. ఈ రోజు మన ఇంటి ఓనర్ బాంక్‌కు ఫోన్ చేశాడు. మనం సాధ్యమైనంత త్వరలో ఈ ఇల్లు ఖాళీ చేయాలని చెప్పాడు."

"అదేమిటి? మీరు ఈ వూళ్ళో ఉన్నన్నాళ్ళు మా ఇంట్లోనే ఉండవచ్చు అన్నా డన్నారు కదా? ఆయన కింకా చాలా ఇళ్ళున్నాయి కదా? ఈ ఇల్లే ఎందుకు కావాలట?"

"తెలియదు. ఎవరో ఈ ఇల్లు కొనుక్కున్నారట."

"ఏది ఏమైతేనేం, ఈ ఇల్లు మనం ఖాళీ చేయాలి. పోనీలెండి. ఇదేమైనా మన సొంత ఇల్లా! ఇది కాకపోతే ఇంకొకటి. దానికోసం మీ రెందుకు దిగులు పడాలి?"

"నేను ఆలోచించేది అది కాదు. దీని వెనక అదృశ్య హస్తం ఉందా? అని."

* * *

స్వాతి బాల్కనీ నుంచి చూస్తే ఖాళీగా ఉన్న ఎదురిల్లు కళాకాంతులు లేకుండా నజీవంగా నిలిచి తనను వెక్కిరిస్తున్నట్లుంది. అయినా, ఆమె మనసు తృప్తిగా ఉంది. ఇప్పుడు తనను వెక్కిరించేవి, తన జీవితంలోని వెలితిని ఎత్తి చూపించే సంఘటనలు, దృశ్యాలు ఏవీ కనిపించవు!

'తను ఇల్లు ఖాళీ చేయించింది తనే అని తెలిస్తే రవి తనను క్షమించడేమో? ఏది ఏమైనా డబ్బుకే విజయం' అని మరోసారి తను నిరూపించుకోగలిగింది. స్వాతి గర్వంగా ఒకసారి నవ్వుకుంది. ★

ఉచితం! ఉచితం !!

తెల్లమచ్చలు


అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాతి మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (GAYA)

పెండ్లికి ముందు, తర్వాత!

నరముల బలహీనత, శుక్లనష్టము, శీఘ్ర స్ఖలనము, ఇతర సెక్స్ సమస్యలకు, చర్మ వ్యాధులకు (ఏ రకమైననూ), ఇస్నోఫీలియా, దమ్ము, ఆయాసము, ఉబ్బసము, అజీర్ణ వ్యాధులకు ప్రత్యేక చికిత్స. పోస్టు ద్వారా కూడా ఔషధములు పంపబడును. వివరాలకు 50 పై.లు స్టాంపులు పంపండి.

బాబా అండ్ కో ఆస్పత్రి,
తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ-3.




S 801 Tel




కేమెల్ సిరా

ఆరు ఆకర్షణీయమైన రంగులలో—
బాగా ప్రవహిస్తూ, అందంగా,
చక్కగా రాసేందుకు కేమెల్ సిరా.